

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
## పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 3 మే 2024 | 8 పేజీలు




# బయటకు రావాలంటేే..
# హడల్





### - తగ్గని సూర్య తాపం
### - ఇంటిపట్టునే జనం

**సూర్య, హుజురాబాద్**

ఉదయం 9 గంటల నుండే సూర్యుడు తన ప్రతాపాన్ని ప్రజలపై చూపుతున్నారు. గత కొన్ని రోజులుగా పగటి ఉష్ణోగ్రత 45 సెంటీగ్రేడ్లకు తగ్గడం లేదు.. ఒకవైపు ఎండ వేడిమి.... ఇంట్లో ఉక్క పోత... ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజువారి కూలి చేసుకునే ప్రజలు ఎండ తాపానికి తట్టుకోలేక (మిగతా 2లో)

### అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ
# ర్యాండమైజేషన్ పూర్తి

### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

లోక్ సభ ఎన్నికలకు సంబంధించి జిల్లాకు అదనంగా కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ (మిగతా 2లో)

# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ..



### - డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పక్కా నిఘా..
### - సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

లోక్ సభ ఎన్నికల విధులను ప్రతి ఒక్కరు నిష్పక్షపాతంగా నిర్వహించాలని, పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థిని ఒకే తరహాలో చూడాలని సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ అన్నారు. గురువారం న్యూ ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమిషనర్ నితేష్ వ్యాస్ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, సన్నద్ధతపై (మిగతా 2లో)





## ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతాం

### - మంత్రి పొన్నం ప్రభాకర్

**సూర్య, బిమ్మికుంట రూరల్**

2 లో

## కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఆదాయం లెక్కింపు

**సూర్య, మల్యాల**

2 లో



## రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

### - ఎన్నికల కోడ్ రాకముందే ప్రతిపాదనలు పంపా
### - రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

2 లో



# నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహణ....

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన వీడియో సమావేశంలో హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసిపాల్గొనగా, పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, వ్యయ పరిశీలకులు సమీర్ నైరంతర్యా లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితేష్ వ్యాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సమయంలో పారదర్శకంగా విధులు నిర్వహించాలని, అందరినీ సమానంగా చూడాలని ఎవరి పట్ల పక్షపాతంతో వ్యవహరించడం చేయవద్దని తెలిపారు. ఎన్నికల విధులు భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా జరగాలని, ఎక్కడా ఏచిన్న పొరపాటు రాకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని, హోమ్ ఓటింగ్ ప్రక్రియను నిబంధనల ప్రకారం మే 8 నాటికి పూర్తి చేయాలని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల వివరాలను పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేయాలని ఆయన సూచించారు. వంద శాతం ఓటర్ సమాచార స్లిప్పులు ప్రతి ఒక్క ఓటర్ కు అందేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రం లొకేషన్ ఓటర్లకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సెక్టార్ అధికారులు విజయవంతంగా పోలింగ్ నిర్వహించడంలో కీలక పాత్ర పోషించాలని, ఈవీఎం యంత్రాలు పనిచేయని పక్షంలో నూతన ఈవిఎం యంత్రం ఏర్పాటు చేసే సమయంలో పాటించాల్సిన నిబంధనలపై సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ అందజేయాలని తెలిపారు. పోలింగ్ రోజున జిల్లా కేంద్రాలలో నిపుణులైన అధికారులచే కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ తేది దగ్గరపడుతున్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, సి విజిల్ యాప్ వినియోగంపై ప్రజలు విశిష్ట ప్రచారం కల్పించాలని, పోలింగ్ శాతం పెరిగే విధంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పెద్దపల్లి పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 55 శాతం ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు సైతం పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం లేకుండా అప్రమత్తంగా ఉంటూ తనిఖీలు చేపట్టామని అన్నారు. సి విజల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, జిల్లాలోపారదర్శకంగా ఎన్నికలను నిర్వహించేందుకు సన్నద్ధంగా ఉన్నా మని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న పెద్దపల్లి ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో దాదాపు 200 పైగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు కల్పన పూర్తయిందని, ప్రతి పోలింగ్ కేంద్రానికి చేరుకునేందుకు రోడ్డు వ్యవస్థ బాగా ఉందని అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాటు చేశామని, ఈవీఎం యంత్రాల తరలింపు, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాల వద్ద అవసరమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎన్నికలలో డబ్బు, మద్యం ప్రభావం ఉండకుండా నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, అక్రమ డబ్బు, మద్యం పంపిణీ కాకుండా గట్టి వ్యవస్థ ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డి.సి.పి. ఎం. చేతన, డి.టి. ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా చేస్తాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో రామగిరిఖిల్లా సమీపంలో ఉపాధిహామీ కూలీలతో ముఖాముఖి కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి వంశీకృష్ణతో కలసి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం పాల్గొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉపాధి హామీ పనిదినాల పెంపుతో పాటు వేతనాల పెంపుదల చేస్తామని శ్రీదర్ బాబు హామీ ఇచ్చారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి దఫాలో ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఏమైనా సమస్యల ఉంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. గడ్డం వంశీకృష్ణ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 10 సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద నిధులు తగ్గించాడు తప్ప కనీసం పని దినాలు కూడా పెంచలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వంద రోజులు ఉన్న ఉపాధి కూలీ పని దినాలను 200 రోజులు చేస్తామన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు ?400 రూపాయలకు పెంపుచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**పలువురు కాంగ్రెస్ లో చేరిక....**

రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ ఆటో యూనియన్ కు సంబంధించి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. గత 24 సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీలో ఉండి ఏమి సాధించలేకపోయామని, ఎలాంటి సంక్షేమ పథకాలు మాకు చేరలేదని కలత చెందిన నాగపల్లి గ్రామానికి చెందిన ఆటో యూనియన్ నాయకులు, నాగపల్లి గ్రామ వార్డు సభ్యులు సట్ల రాజ్ కుమార్ గౌడ్, పొన్నం శ్రీనివాస్ గౌడ్, ఎర్రం శంకర్ ముదిరాజ్, ఎర్రం కుమార్ ముదిరాజ్, చింతం మహేందర్, నిమ్మల చంటి, ఆటో యూనియన్ నాయకులు సతీష్, రవి, నేరెళ్ల సారయ్య గౌడ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి తీరుతాం

**సూర్య, జమ్మికుంట రూరల్**

ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేసి తీరుతాం అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు, హుజురాబాద్ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. నాగంపేట సర్కిల్ వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ...... మే 13 న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజేందర్ రావు గారికి ఓటు వేసి గెలిపించాలని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ లో గెలవకున్న రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకొచ్చారని తెలిపారు. ఆరు గ్యారంటీ లు అమలు చేయలేదని అందరూ అంటున్నారని, అధికారంలోకి రాక ముందే బీజేపీ నల్లధనం తెచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తామన్నారు..వచ్చాయా..? సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్నారు, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామన్నారు, రైతులకు పెన్షన్ ఇస్తామన్నారు, తెలంగాణ విభజన హామీలు అమలు చేయలేదని ఎద్దేవా చేశారు. నల్ల చట్టాలు తెచ్చి ఇబ్బందులు పెట్టారని, ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. బండి సంజయ్ నియోజకవర్గంలో తిరగక.. ఎక్కడ అభివృద్ధి చేయక అక్షింతలు పంచి రాముడి ఫోటో పెట్టి ఓట్లు అడుగుతున్నారని అన్నారు. నేను ఎంపిగా ఉన్నప్పుడు జమ్మికుంట మండలానికి మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాల, రైల్వే స్టేషన్, ఫైర్ స్టేషన్, బోర్లు వేశానని, తిరుపతి రైలు తెచ్చాను అని అన్నారు. రాజేందర్ రావు చదువుకున్న వ్యక్తి..... ఆలోచన ఉంది.. దానికి తోడు మేమున్నాం అని అన్నారు. ఐదు గ్యారంటీలను అమలు చేశామని, ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తున్నాం అని అన్నారు. టిఆర్ఎస్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని అన్నారు. బిఆర్ఎస్, బీజేపీ లకు ఓటు వేసి వృదా చేసుకోవద్దని, పేపర్ -1 లో ఫెయిల్ అయ్యాడు ప్రణవ్ ఓడిపోయాడు, మీకు దమ్ముంటే పేపర్ - 2 లో ప్రణవ్ నీ గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బయటకు రావాలంటే... హడల్

(మొదటి పేజీ తరువాయి)

నానా అవస్థలు పడుతున్నారు. కొంత మంది అయితే ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుండడంతో వడదెబ్బ తాకే పరిస్థితి ఉండడంతో పనులకి వెళ్లడం లేదు. ఎండ వేడిమి తీవ్రంగా ఉండడంతో పలువురు అనేక అనారోగ్య సమస్యలకు గురై ఆసుపత్రిపాలవుతున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా పనుల కోసం బయటికి వచ్చేవారు జంకుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే బయటకు వస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్ తగ్గడంతో ప్రయాణాలు కూడా తగ్గించుకున్నారు. మధ్యాహ్నం వేళల్లో బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య కొంతమేర తగ్గిందని ఆర్టీసీ అధికారులు సెలవిస్తున్నారు. ఎండ తీవ్రత ఉండడంతో పిల్లలు వృద్దులు తీవ్ర ఇబ్బందులకు అసౌకర్యానికి గురవుతున్నారు. మూగజీవాలు సైతం ఎండ వేడిమికి ఇబ్బంది పడుతున్నాయి. రాష్ట్రంలోనే అత్యధిక వేడిమి ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంటలో నమోదు కావడం విధితమే. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మొన్నటి వరకు చికెన్ ధర పెరిగిందల్లా ప్రస్తుతం వ్యాపారులు తగ్గించారు. కోడిగుడ్ల ధరలు సైతం ఎండ వేడిమి దృష్ట్యా తగ్గుదలకు చేరాయి. సాయంత్రం ఏడు గంటల వరకు కూడా వడగాలులు తగ్గకపోవడంతో ప్రజలు ఇండ్లలోనే ఉంటున్నారు. పిల్లలను వృద్ధులను సాయంత్రం వరకు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు జాగ్రత్తలు పడుతున్నారు. రోహిణి రాకముందే ఇంత ఎండలు ఉండడంతో మే నెల ఎలా గడుస్తుందోనని ప్రజలు భయపడుతున్నారు. ఎండల తీవ్రత భారీగా ఉండడంతో రోజువారి వ్యాపారాలు చేసుకునే వీధి దుకాణదారులకు గిరాకీలు తగ్గిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ప్రజలు డీహైడ్రేషన్ కాకుండా ఉండటం కోసం నాలుగు లీటర్ల మంచినీరు తాగాలని, వదులుగా ఉండే దుస్తులను ధరించాలని, తప్పనిసరి పరిస్థితుల్లో ఎండ సమయంలో వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపి కానీ, ఇతర ఎండ పడకుండా ఉండే వస్తువులు కానీ వాడాలని వైద్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. ఇంట్లో చల్లగా ఉండే పరిస్థితి కల్పించుకోవాలని కొబ్బరి నీరు, పండ్ల రసాలు మాత్రమే తీసుకోవాలని సూచిస్తున్నారు. ఏది ఏమైనా ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టకపోతే కొత్త ఆరోగ్య సమస్యలు వస్తాయని అంటున్నారు.

## కొండగట్టు చిన్న హనుమాన్ జయంతి ఆదాయం లెక్కింపు

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం చిన్న హనుమాన్ జయంతి దీక్షపరులునుండి వచ్చిన ముడుపులు విప్పగా లెక్కింపు చేపట్టారు ఆదాయం రూ..1.53.461.00 సమర్పించుకున్నట్టు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో అంజయ్య, సూపరింటెండెంట్ సునీల్ కుమార్, సంపత్ పాల్గొన్నారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వేములవాడ, సిరిసిల్ల అసెంబ్లీ సెగ్మెంట్ లకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా నాయక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న 21 రోజుల హుండీ ఆదాయం రూ.1.52 కోట్లు

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామివారి 21 రోజుల ఆదాయాన్ని గురువారం లెక్కించగా నగదు రూ.1కోటి,52లక్షల,15 వేల,575 సమకూరగా, 218 గ్రాముల బంగారం, 11కిలో ల 500 గ్రాముల వెండి ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కృష్ణప్రసాద్ తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ డి.కృష్ణప్రసాద్ , కరీంనగర్ అసిస్టెంట్ కమీషనర్ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ, ఏ ఈ ఓ ఎస్. హరికిషన్, జయకుమారి, బి.శ్రీనివాస్,పి .నవీన్,ఆలయ ఉద్యోగులు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటుగా శ్రీ రాజ రాజేశ్వర సేవాసమితి వారు పాల్గొన్నారు.



# పోలీసులు కస్టడీలో నలుగురు అక్రమ భూ ఆక్రమణ నిందితులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వాటినే నిజమైనవిగా చూపించి ఇంటిస్థలాన్ని కాజేయడమే గాక విక్రయదారులను బెదిరింపులకు గురిచేసి డబ్బు దోపిడీకి పాల్పడినందుకు గాను, బాధితుడు కరీంనగర్ బ్యాంకు కాలనీ కి చెందిన దొమ్మటి యుగందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 18 వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి తో పాటు ఆమె భర్త కృష్ణ గౌడ్, కొత్త జైపాల్ రెడ్డి లతో పాటు మున్సిపల్ ఆర్ ఐ/ సీనియర్ అసిస్టెంట్ జంకే శ్రీకాంత్ , మున్సిపల్ బిల్ కలెక్టర్ కొత్తపల్లి రాజు తో సహా మొత్తం 12 మంది పై కొత్తపల్లి



పోలీసుస్టేషన్ లో కేసు నమోదు కాగా, అందులో నలుగురైన A6. మొహమ్మద్ ఫిరోజ్ ఖాన్ , రేకుర్తి, A7. కాంపెల్లి రామాంజనేయులు గట్టుబుత్కూరు A9. జంకే శ్రీకాంత్ (మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ / ఆర్ ఐ ) విద్యానగర్. A10. కొత్తపల్లి రాజు, సీతారాంపూర్. లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన విషయం తెలిసిందే, కాగా కేసుకు సంబందించిన మరింత కీలక సమాచారం సేకరించేందుకు నలుగురు నిందితులని కోర్టు అనుమతి ద్వారా ఈ రోజు అనగా గురువారం ఉదయం 10.30 గంటల నుండి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కొత్తపల్లి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితులను విచారణతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాదీన పరుచుకున్నారని రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గౌడ సంఘం అధ్యక్షులుగా ముంజ వెంకన్న

**సూర్య చిగురుమామిడి...**



చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గౌడ సంఘ గ్రామ శాఖ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన గ్రామ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముంజ వెంకన్న గౌడ్, ఉపాధ్యాక్షులుగా పచ్చిమట్ల జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పచ్చిమట్ల మధుసుధన్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని శ్రీనివాస్,పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, బొంగోని రమేష్,పూదరి వెంకన్న, పచ్చిమట్ల పర్శారాములు, పూదరి వెంకన్న, ముంజ చంద్రయ్య, పూదరి పర్మారాములను ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ముంజ వెంకన్నను పలువురు గౌడ కులస్థులు శాలు వాలు కప్పి శుభాంక్షాలు తెలిపారు. గౌడ సంఘం అభివృద్ధికి అందరి సహ కారంతో తన శాయ శక్తుల కృషి చేస్తానని వెంకన్న చెప్పారు.సంతోషంలోనే కాదు ఏవ్వరికి ఏలాంటి అపద వచ్చిన ముందు ఉంటామని తెలిపారు. తమ ఎన్ని కకు సహాకరించిన కుల బంధువులకు పేరుపేరున నూతన కమిటి కృతజ్ఞతలు తెలిపారు.

## హజ్ యాత్రికులకు వాక్సినేషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో గల హెల్త్ వెల్నెస్ సెంటర్ లో హజ్ యాత్రికులకు వాక్సినేషన్ చేయడం జరిగింది. జిల్లాలో హజ్ కమిటీ సభ్యుల సహకారంతో జిల్లా ప్రధాన ఆస్పత్రి హజ్ ప్రయాణికులకు ఓరల్ పోలియో, మెన్ఇంజైటిస్, సైమన్ ఇమ్మినో డెఫిషియన్సీ వైరస్ వాక్సీన్స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరెంటెంట్ డాక్టర్ వీరారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత, డాక్టర్ నవీన ,డాక్టర్ సాజిదా, హతహరి డి ఐ ఓ, డాక్టర్ జువేరియా డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ కరీంనగర్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 119 హజ్ ప్రయాణికులకు వాక్సినేషన్ చేయడం జరిగింది.





## మృతురాలి కుటుంబానికి పరామర్శ... ఆర్థిక సాయం అందజేత

**సూర్య వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల ఐలమ్మ ఎండకు వడదెబ్బ తగిలి మరణించారు. విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య హుటాహుటిన వెళ్లి మృతి పట్ల తీవ్ర దిగ్రాంతి వ్యక్తం చేసి మృతురాలికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయ నిమిత్తం మృతురాలి భర్త కు రూ. 2000 అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబాల మధునయ్య, కొమురయ్య, సమ్మయ్య, రాజేష్ తదతరులు ఉన్నారు.



## పిడి రాజిరెడ్డికి ఘన సన్మానం

**సూర్య హుజురాబాద్**

విద్యార్థుల, యువకుల క్రీడా నైపుణ్యాన్ని పెంచుతున్న పిడి కొన్ని రాజిరెడ్డికి గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఎదులాపురం వాకర్స్ ఆధ్వర్యంలో ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు రాజిరెడ్డి వాకర్స్ కు చేస్తున్న సేవలను వివరించారు. డబ్బుల కోసం కాకుండా సేవా లక్ష్యంతో రాజిరెడ్డి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎదులాపురం వాకర్స్ ప్రతాప శ్రీనివాస్, భూసారపు శంకర్, ప్రతాప రమేష్, ప్రభాకర్ రెడ్డి, దురై రాజు, బండి రమేష్, పంజాల రవీందర్, భూసారపు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, సారంగపాణి, షరీఫ్, శ్రీనివాస్, మునిరొద్దిన్, శ్రీధర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 4న ఫెయిల్ అయిన విద్యార్థుల సదస్సు

**సూర్య హుజురాబాద్**



ఈనెల 4వ తేదీ శనివారం రోజున హుజురాబాద్ శివారు లోని మైనార్టీ గురుకుల కళాశాలలో 10వ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులతో కలెక్టర్ సద స్సు నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఎంఈవో కేతిరి వెంకట నరసింహారెడ్డి తెలిపారు. ఈ సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికారి సిహెచ్ జనార్దన్ రావు తో పాటు ఎంఈవో విడపు శ్రీనివాస్, ఇతర విద్యాశాఖ అధికారులు, పిల్లల తల్లిదండ్రులు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిఆర్పిలు రంగు దామోదరచారి, అమరేందర్, రాజిరెడ్డి, రవిబాబు, మధు, సుధామన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సిద్ధాంతాలను అగౌరవ పరుస్తున్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి

**సూర్య చిగురు మామిడి...**



చిగురుమామిడి కమ్యూనిస్ట్ పార్టీ సిద్ధాంతాలను చిగురుమామిడి మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి అగౌరవ పరుస్తున్నారని,అర్థంపర్థం లేని సాకులు చూపి తనను గ్రామ శాఖ కార్యదర్శి పదవి నుండి తొలిగించారని మామిడి సంపత్ ముదిరాజ్ మండిపడ్డారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లిలో గురువారం విలేఖరుల సమావేశంలో మామిడి సంపత్ మాట్లాడుతూ గ్రామ శాఖ కార్యదర్శిగా నియామకం అయినప్పటి నుండి సిపిఐ పార్టీ అభివృద్ధి కోసం గ్రామస్థాయిలో సైనికుడిలా పని చేశానని పేర్కొన్నారు.పార్టీ అదేశాల మేరకు పార్టీ సభ్యత్వాలు చేశానని, గ్రామంలో కర్యకర్తలకు అండగా ఉంటు పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసినట్లు సంపత్ తెలిపారు.చిన్నచిన్న సాకులు చూపుతూ తనకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా గ్రామంలో పార్టీ సమావేశం పేట్టి కొత్త కార్యదర్శిని ఏలా నియామిస్తారని సంపత్ అగ్రహాం వ్యక్తం చేశారు. మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తీరుపై జిల్లా నాయకత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా తొలిగించి తనను అగౌరవ పరచిన లక్ష్మారెడ్డి తను చేసిన తప్పును రుజువు చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి లక్ష్మారెడ్డి తీరును పలువురు సిపిఐ పార్టీ నేతలు సైతం తీవ్రంగా ఖండించారు.

## పోలీసులు కస్టడీ లో ఐదుగురు బుల్డోజర్ గ్యాంగ్ నిందితులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నఖిలీ ధ్రువ పత్రాలు సృష్టించడమే గాక, అక్రమంగా ఇంట్లోకి చొరబడి పలు ఇల్లు కూల్చడమే గాక, ప్రజలను భయ బ్రాంతులను గురి చేసారని బాధితుడు, కరీంనగర్ ఆదర్శ నగర్ కు చెందిన మొహమ్మద్ లతీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత నెల 23 వ తేదీన నమోదు చేసిన కేసులో ఐదుగురైన బారాజు రత్నాకర్ రెడ్డి, చందా శంకర్ రావు, బకిట్ సాయి, పిట్టల మధు, షాహిద్ ఖాన్ లను అరెస్ట్ చేసి కరీంనగర్ రూరల్ పోలీసులు రిమాండ్ కు తరలించిన విషయం విధితమే. కాగా కేసుకు సంబందించిన మరింత కీలక సమాచారం సేకరించేందుకు నలుగురు నిందితులని కోర్టు అనుమతి ద్వారా ఈ రోజు అనగా గురువారం ఉదయం 10.30 గంటల నుండి శుక్రవారం ఉదయం 10.30 గంటల వరకు కొత్తపల్లి పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. కస్టడీకి తీసుకున్న నలుగురు నిందితులను విచారణతో పాటు ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను రూరల్ ఏ. ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ స్వాదీన పరుచుకున్నరు.

## రెండో పిఆర్సీ కమిషన్ చైర్మన్ కు వినతి

**సూర్య హుజురాబాద్**



తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ రెండో పిఆర్సీ కమిషనర్ చైర్మన్ రిటైర్డ్ ఐపీఎస్ ఎన్. శివశంకర్ ను గురువారం హైదరాబాద్ లో బిఆర్కే భవన్ లో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా రెండో పిఆర్సీ లో వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగుల సమస్యలపై వినతి పత్రం అందజేసి వివరించినట్లు ఆయన తెలిపారు. రెండు అదనపు ఇంక్రిమెంట్లు మంజూరి, 103 జీవో ప్రకారం అందరూ ఏసిటీ వరకు కన్వెన్షన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. పిఆర్సీ లో 45 శాతం ఫిట్ మెంట్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు విక్టర్ పాల్, రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు ప్రభాకర్, ఎంవియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్యుమెంట్తో భూమి కబ్జాకు యత్నించిన వ్యక్తి అరెస్ట్

**సూర్య చొప్పదండి**

రుక్మాపూర్ గ్రామంలో నకిలీ ధ్రువ పత్రాలు సృష్టించి భూమి కబ్జాకు యత్నించిన ముద్దసాని కొమురయ్య ను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ ఉపేంద్ర చారి తెలిపారు.ఎస్ ఐ తెలిపిన వివరాలు ప్రకారం రుక్మాపూర్ గ్రామంలో సర్వేనెంబర్ 15/%ఖ% లో 35 గుంటల భూమిని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని రంగయ్య, వంగా నరేష్,చొప్పదండి కి చెందిన గుర్రం రాజేందర్రెడ్డి, గుర్రం ఇంద్రసేనారెడ్డి నలుగురు కలిసి 2017లో లంక రాజయ్య కుమారుల దగ్గర నుండి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆ భూమిపై ముద్దసాని రాజయ్య అనే వ్యక్తి ఆ భూమి తనదేనని కోర్టులో కేసు వేయడంతో పై నలుగురు వారితో లోకాదశిలో రాజీకుదుర్చుకున్నారు. తర్వాత వాళ్ళ అవసరాల నిమిత్తం భూమిని అమ్ముకోవడానికి న్యాయపరమైన చిక్కులు ఉండకుండా ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంప్రదించమని పేపర్ ప్రకటన ఇవ్వగా రుక్మాపూర్ గ్రామానికి చెందిన నిందితుడు ముద్దసాని కొమురయ్య,అతని స్నేహితుడు లంక శేఖరు సదరు భూమిని కాజేయాలని దురుద్దేశంతో 2013లో ముద్దసాని రాజయ్య దగ్గర నుండి కొనుగోలు చేసినట్టు ఒక తెల్ల కాగితంపై 34 లక్షలకు ఒప్పందం చేసుకొని 24 లక్షలు మొదట తరువాత మిగతా పది లక్షలు చెల్లించినట్లు సంబంధం లేని వ్యక్తుల సంతకాలు సాక్షులుగా పెట్టి ఒక సాదాభాయినామా కాగితాన్ని సృష్టించినట్లు తెలిపారు.తరువాత బుద్ధసాని రంగయ్య అతని అనుచరులు ఇచ్చిన పేపర్ ప్రకటనకు జవాబు ప్రకటనగా అట్టి భూమిపై హక్కులు తమకే ఉన్నాయని ఒక తప్పుడు ప్రకటన ఇచ్చి అట్టి స్థలాన్ని వివాదం చేశారు. వాస్తవంగా పట్టాదారులైన ముద్దసాని రంగయ్య అతని ముగ్గురు అనుచరులను మోకాపై డిస్టర్బ్ చేస్తూ బూతులు తిడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ ఎస్సీ ఎస్టీ తప్పుడు కేసులు పెడదామని బెదిరిస్తున్నారని ముద్దసాని రంగయ్య చొప్పదండి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు పై విచారణ జరిపి ముద్దసాని కొమరయ్య,లంక శేఖర్లపై చీటింగ్,ఫోర్జరీ ఫాల్సిఫికేషన్ తదితర సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడు ముద్దసాని కొమురయ్య ను బుధవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్ ఐ తెలిపారు.మరో నిందితుడు శేఖర్ ప్రస్తుతం కరీంనగర్ రూరల్ కు సంబంధించిన కేసులో జైలులో ఉన్నాడని తెలిపారు.




# సూర్య

www.suryaa.com




## ఇచ్చిన ప్రతి హామీకి కట్టుబడి ఉన్నాం

### - ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**



సాధారణ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీకీ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ పై ఉందని అధికారం వచ్చిన 3 నెలలలోనే తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన అందిస్తున్నాం అని గురువారం కొడిమ్యాల మండలం తుర్కాసినగర్, నమిలికొండ, శ్రీరాములపల్లి, తిప్పాయిపల్లి, నల్లగొండ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు తరపున శాసన సభ సభ్యులు మేడిపల్లి సత్యం ప్రచారం నిర్వహించారు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో చెయ్యి గుర్తుపైన ఓటువేసి మన నియోజకవర్గ ముద్దు బిడ్డ వెలిచాల రాజేందర్ ని గెలిపిస్తే అటు కేంద్రం నుంచి వచ్చే నిధులలతో నియోజకవర్గాన్ని అత్యుత్తమ ఆదర్శవంతంగా తీర్చిదిద్దావచ్చని విజ్ఞప్తి చేశారు, వివిధ పార్టీల నుండి వచ్చిన నాయకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ఎంపిపి మెన్నేని స్వర్ణలత, కెడిసిసి మాజీ డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి కొడిమ్యాల మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్ ఎంపీటీసీలు సుజాత శోభన్,చీకట్ల సింధు,మల్లారెడ్డి, ప్యాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి,భూషణ్ రెడ్డి, గడ్డం చంద్రమోహన్ రెడ్డి,కమలాకర్ రెడ్డి,మైనార్టీ నాయకులు హుస్సేన్,జితేందర్ రెడ్డి,బొక్కెన కిషన్, కుందనపల్లి మధుసూదన్ రెడ్డి, బొక్కెన కృష్ణంరాజు,నర్సయ్య, దండు మల్లయ్య,బాపు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,నవీన్, పాల్గొన్నారు.

## ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

**సూర్య జగిత్యాల**



జగిత్యాల రూరల్,అర్బన్ మండలాల లోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అనంతారం, తకళ్ళపల్లి, కల్లెడ, లక్ష్మీపూర్, గోపాల్రావుపేట ఐకేపీ కోనుగోలు కేంద్రాలను సివిల్ సప్లయ్ అధికారి వరప్రసాద్,ఎపియం వి.గంగాధర్ గురువారం పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియ, ధాన్యం సరఫరా, ట్రాన్సుపోర్టు, పుస్తకాల నిర్వహణ, టాబ్ డేటా ఎంట్రీ,లోకల్ యాప్ ఎంట్రీ తదితర అంశాలను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. మండలంలో 22 కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 32000 వేల క్వింటాళ్ల ధాన్యం కోనుగోళ్లు చేయడం జరిగిందని, వేగవంతంగా కొనుగోళ్లు చేయడం జరుగుతుందని అన్నారు. సి.సి.లు శ్రీనివాస్,మరియా, సాగర్, వి.ఓ.ఏ.లు లత,భాగ్య లక్ష్మి,గోవిందా, మీరా, కమిటీ సభ్యులు,రైతులు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన జడ్పి సీఈవో

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ వెంకటాపూర్ సంగం, నాగులపేట లోని ఉపాధి హామీ పనులను జిల్లా పరిషత్ సీఈఓ రఘువరనగురువారం పరిశీలించారు. అనంతరం కూలీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి రావాలని అలాగే పని ప్రదేశం వద్ద స్టడెంట్ నెట్, నీటి సౌకర్యము, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సరి లో మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్ని మొలకెత్తే విధంగా జాగ్రత్త తీసుకోవాలని సిబ్బందికి సూచించినారు. వడ దెబ్బ తగలకుండా తీసుకునే జాగ్రతలను ప్రజలకు తెలియజేయాలన్నారు.కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిలతో సమావేశం నిర్వహించినారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో వోదెల రామకృష్ణ, ఎంపీవో నీరజ, ఏ పీ ఓ మమతా, ఉపాధి హామీ సిబ్బంది కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీకి బుగ్గారం జెడ్పిటీసీ, ఎంపిపి రాజీనామా

### - మాజీ మంత్రి కొప్పుల చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన

**సూర్య జగిత్యాల**



ధర్మపురి నియోజకవర్గ పరిధిలోని బుగ్గారం జెడ్పిటీసి బాదినేని రాజేందర్, ఎంపీపీ బాధినేని రాజమణి దంపతులు బీఆర్ఎస్ పార్టీకి, సభ్యత్వానికి గురువారం రాజీనామా చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లిలో గల వారి నివాసంలో ఈ మేరకు ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెరాస పార్టీ ప్రారంభం నుండి కెసిఅర్ గెలవాలని, తెలంగాణ వాదం నిలవాలని బీఆర్ఎస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశాం అన్నారు. తెలంగాణ సాధనలో కూడా భాగస్వామ్యం అయ్యాము, పార్టీ పిలుపు మేరకు అన్ని రకాల సేవలు చేశాము అని వివరించారు. కానీ పార్టీ మమ్ములను అణిచివేతకు గురి చేసి చిన్న చూపు చూసింది, కొప్పుల ఈశ్వర్ కు ఎంతో సపోర్ట్ చేసి ఆయన గెలుపు కోసం కృషి చేశాము. ఆయన కూడా మమ్మల్ని చిన్న చూపు చూసినట్లు అనిపించింది. పార్టీని వీడుతుంటే చాలా భాదగా ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల కోరిక మేరకు, మా కార్యకర్తల కోరిక మేరకు పార్టీ కి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాము, త్వరలో మా భవిష్యత్ ప్రణాళిక ప్రకటిస్తాం అన్నారు.



## వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య,రాయికల్**

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ జగిత్యాల ఆధ్వర్యంలో ఉచిత వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం ను గురువారం మండలం లోని భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి,రవిష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వ్జేసవి లో శిక్షణకు హాజరు కావడం వల్ల,చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా,క్రీడల ద్వారా శారీరక,మానసిక దృఢత్వం పొందుతారని అన్నారు. ఇట్టి శిక్షణ నేటి నుంచి నెల రోజులు నిర్వహిస్తారని తెలిపారు. శిక్షణలోపాల్గొనడానికి ఐదవ తరగతి నుండి డిగ్రీ చదివే విద్యార్థులు అర్హులని తెలిపారు.రాయికల్ మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులు, యువత ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.క్రీడలను ప్రోత్సహించ టంలో ముందుండే విజేత యూత్ వారు క్రీడాకారులకు,నెలరోజుల పాటు జరిగే వేసవి శిక్షణ శిబిరానికి రోజు సాయంత్రం ఇచ్చే స్నాక్స్ ని ఇవ్వనున్నట్లు విజేత స్పోర్ట్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ రమేష్ రెడ్డి తెలిపారు.క్రీడాకారులు ఈ శిబిరంలో మెలుకువలు నేర్చుకుని జిల్లా,రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## పాఠశాల విద్యార్థులకు డ్రెస్సులు కుట్టే కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ చరణ్ దాస్..

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకారుప దుస్తులు మహిళ సంఘాల సభ్యులు కుట్టుటకు గాను క్లస్టర్ లెవల్ కి ఒక కుట్టు పని కేంద్రాన్ని ఏర్పాటు లో భాగంగా గురువారం జగిత్యాల రూరల్, అర్బన్ మండలాల్లోని పోరండ్ల, లక్ష్మిపూర్, మోతే గ్రామాల్లో సెంటర్స్ ని జిల్లా ఐకేపీ ఎపిడి చరణ్ దాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ ప్రిన్సిపల్ సేక్రటరీ ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులకు మహిళ సంఘాల సభ్యులు ఏకారుప దుస్తులు కుట్టుటకు గాను ప్రతి మండలం లో ప్రతి సీసీ కి ఒక సెంటర్ పెట్టి అక్కడే మహిళలు కుట్టే విదంగా ప్లాన్ చేయడం జరుగుతుందని అన్నారు. త్వరలోనే కేంద్రాలను అన్ని మండలాల్లో క్లస్టర్ స్థాయిలో కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.జిల్లా డీపీఎం మల్లేశం, ఎపియం వి.గంగాధర్, సి సి.లు రవీందర్,మరియా, సాగర్, మండల సమాఖ్య అధ్యక్షురాళ్లు సత్తెమ్మ, భవాని, వి వో ఏ లు రమ, సత్య, భాగ్యలక్ష్మి, రాజ్య లక్ష్మి, మమత, రజిత, మహిళ సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.



## అసలైన భూకబ్జాదారు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు

**సూర్య -కోరుట్ల**



అసలైన భూ కబ్జాదారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆరోపించారు. గురువారం కోరుట్ల పట్టణం లోని జువ్వాడి భవన్లో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరూ కూడా భూకబ్జాదారులే అని మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆరోపించడాన్ని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. బి ఆరెఎస్ పార్టీని వీడిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు భూకబ్జ చేసింది నిజమైతే ఇన్ని రోజులు వారిని ఎందుకు ఉపేక్షించావని శాసనసభ్యునిగా వారిపై ప్రభుత్వపరంగాపార్టీ పరంగా ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. అసలైన భూకబ్జాదారు నువ్వేనని ఖాదీ బోర్డుకి సంబంధించిన భూములు అక్రమంగా అమ్ముకొని కోట్లాది రూపాయలు వెనుకేసుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. అభివృద్ధి విషయం విద్యాసాగర్ రావు మాట్లాడడం హాస్యాస్పదమని అభివృద్ధి అంటే ఏమిటో విద్యాసాగర్రావుకు తెలుసా అని ప్రశ్నించారు .గతంలో ముత్యంపేట నిజాంశుగర్ ఫ్యాక్టరీని తే రిపించని పక్షంలో ఫ్యాక్టరీ గేటుకు ఉరివేసుకుంటానని చెప్పిన విద్యాసాగర్ రావు ఫ్యాక్టరీ తెరిపించను లేదు ఉరి వేసుకొను లేదు అని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక తెలుగుదేశం పార్టీకి గౌరవప్రదంగా రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి పిసిసి అధ్యక్షునిగా పార్టీ విజయానికి తన వంతు కృషిచేసి ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రిఅయ్యారని జన రంజక పాలన చేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి గురించా నీవు మాట్లాడేదిఅని అన్నారు. గతంలోనీవు కోట్లది రూపాయలు లంచం తీసుకుని ఎమ్మెల్సీకి ఓటు వేసిన విషయం అప్పుడే మర్చిపోయావా ఈ విషయంలోస్వయంగా మీ పార్టీ అధ్యక్షుడే నిన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసునని అన్నారు .ముందుగా కాంగ్రెస్ పార్టీతో రాజకీయ జీవితం ప్రారంభించిన నువ్వు తెలుగుదేశం పార్టీ లో చేరి ఆ తర్వాత చంద్రబాబు నాయుడు ప్రాపకంతో ఆర్టీసీ జోనల్ చైర్మన్ పదవి చేపట్టి ఆ వెనువెంటనే తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన చరిత్ర నీది అని అన్నారు. ఇప్పటికైనా భూకబ్జాదారులు ఎవరో బహిరంగంగా బయటపడితే వారిపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. అవినీతిపరులు ఎంతటి వారైనా ఉపేక్షించే సమస్య లేదని నీలాగా అవినీతికి పాల్పడలే వారిని కాపాడబోమని అన్నారు. అవినీతికి పాల్పడ్డ అతిపెద్ద భూకబ్జాదారు నువ్వే కాబట్టి ఈ 15 సంవత్సరాల్లో ఈ భూకబ్జాదారుల విషయం నీకు గుర్తు రాలేద ఈరోజు ఆరోపణలు చేస్తున్నావు అని కృష్ణారావు విమర్శించారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ ,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి ,వెంకట్ రెడ్డి ,కోటదుర్గరాజ్, కాస సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

శుక్రవారం 3 మే 2024




# బీజేపీ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర....

**- డబ్బులు ఉన్న వారికే కాంగ్రెస్ టిక్కెట్ల కేటాయింపు... - రాష్ట్ర దళిత సంఘం, జిల్లా ప్రజాకళ సంఘం అధ్యక్షులు కంసాల శ్రీనివాస్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్ర చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ డబ్బులు ఉన్నవారికి టికెట్లు కేటాయిస్తున్నారని రాష్ట్ర ఎస్సీ సంఘం, జిల్లా ప్రజాళిక సంఘం అధ్యక్షుడు కంసాల శ్రీనివాస్ అన్నారు. పెద్దకల్వల లోని కలెక్టరేట్ ముందు దళిత నేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి దళిత సమాజానికి వ్యతిరేకంగా ఉన్నాయని, సామాజిక న్యాయం కొరవడిందని అన్నారు . పెద్దపల్లి పార్లమెంటు స్థానాన్ని మాదిగలకు కేటాయించకుండా అవమాన పరుస్తున్నారని, కేవలం ఒకే కుటుంబం కు కేటాయించి వారే లబ్ధి పొందుతున్నారని ఆరోపించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మంత్రి పదవి ఇవ్వకుంటే వంశీకి ఎంపీ టికెట్ ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకున్నారని విమర్శించారు. నిలకడగా ఒక



పార్టీలో ఉండక కాంగ్రెస్కు 500 కోట్లు ఇచ్చి ఎంపీ టికెట్ కొనుక్కున్నారని , పదవి అడ్డుపెట్టుకొని కోట్లు సంపాదిస్తున్నారని ఆరోపించారు. బిజెపి నాయకులతో మందకృష్ణ మాదిగ కలిసి ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని తెలిపి ఇప్పటికీ ముందుకు పోలేదని, అంతేకాక రిజర్వేషన్లు ఎత్తివేసే విధంగా కేంద్రం ఆలోచిస్తుందని అన్నారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని నేతకాని, మాదిగ, మాల కులస్తులు అందరు కలిసి బి ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు పూర్తి మద్దతు ఇస్తామని అన్నారు. నేతకాని రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు మాట్లాడుతూ రాజకీయ ఓనమాలు తెలియని వంశీకృష్ణకు టికెట్ కేటాయించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు మోసిన వారికి ఏమీ లేదని విమానంలో తిరిగే వంశీకృష్ణకు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో 265,000 మంది నేతకాని, లక్ష 90 వేల మంది మాదిగలు, 75 వేల మాలలు ఉన్న వీరందరిని కాదని డబ్బులు ఉన్నవారికే టికెట్ కేటాయించారని ఆరోపించారు . ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కన్వీనర్ ముత్యాల గంగారం, తెలంగాణ మాదిగ దండోరా వర్కింగ్ ప్రెసిడెంట్ కూనసపల్లి రవి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు మంథని లక్ష్మయ్య ,జిల్లా అంబేద్కర్ ఉపాధ్యక్షులు వేల్పుల గట్టయ్య, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ ,అంబేద్కర్ సంఘం యువజన అధ్యక్షుడు చిలుముల మహేందర్ , మాదిగ హక్కుల పోరాట సమితి పెరిక బానేష్, జగిత్యాల జిల్లా నేతకాని అధ్యక్షులు దుర్గం రవి నేతకాని, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# ఉపాధిహామీ పథకం కాంగ్రెస్ ఘనతే.

**- గడ్డం వంశీకృష్ణను అధిక మెజారిటీతో గెలిపించండి.**

**- కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టి పేదల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు.గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారంలోఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ కూలీలను, హమాలీ కార్మికులను కలిసి మాట్లాడారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కాంగ్రెస్ పేదల పక్ష పాతి అని, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. గతంలో అధికారంలో ఉన్న బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రజలను నిండా ముంచిందని ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఆగస్టు 15వ తేదీన రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని వర్షాకాలం పంట నుండి రైతులకు రూపాయలు 5 బోనస్ చెల్లిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారన్నారు స్వామినాథన్ కమిటీ రిపోర్టు ఆధారంగా ప్రతి పంటకు మద్దతు చట్టబద్ధత కల్పిస్తామని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద మహిళ బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు వేస్తామన్నారు ఉపాధి హామీ పథకాన్ని దేశంలో ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పని దినాలను 200కు పెంచి రోజువారి కూలి 400 వచ్చే విధంగా పెంచుతుందన్నారు. ఈ ప్రాంతానికి సుదీర్ఘమైన సేవలందించిన కాక వెంకటస్వామి మనవడు గడ్డం వంశీకృష్ణ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిగా పోటీలో ఉన్నారని ఆయనను గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈనెల 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉపాధి కూలీలను అభ్యర్థించారు. ఆయన వెంట నాయకులు ఈద సత్యనారాయణ రెడ్డి, బాల సమ్మయ్య, గుడ్ల సంపత్ ,మేడి అశోక్ గౌడ్, సబ్బని రాజమల్లు, రానవేన రవీందర్, కాల్వ వేమారెడ్డి, నోముల కిరణ్ ,చీర ఓదెలు, ఆవుల సాయి, బందారి సంపత్ ,ఎండి రహీం ,కొండిల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ ప్రచారం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల్లో బి ఆర్ ఎస్ పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కు మద్దతుగా కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. గురువారం మల్యాల, మిర్జంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల పని వద్ద పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ఎంపీపీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే కరువు వస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో దౌర్భాగ్య పాలన కొనసాగుతుందని రైతులను,మహిళలను,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి అమలు గానీ హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కొప్పుల ఈశ్వర్ కార్మిక బిడ్డ,బడుగు బలహీన వర్గాల నాయకుడు,ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉండే స్థానికుడైన బి ఆర్ ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ కామిడి సంధ్య వెంకట్ రెడ్డి, ఎంపీటీసీలు మాదాసి సువర్ణ-చందు,బోల్లమల్ల కొసల్య – శంకర్, మండల యూత్ అధ్యక్షులు నూనేటి కుమార్ యాదవ్ ,మాజీ సర్పంచ్ లు శిలారపు మల్లయ్య,జక్కే రవీందర్ గౌడ్,సీనియర్ నాయకులు గొడుగు మల్లేష్ యాదవ్,నరెడ్ల సదానందం,వెన్నెల సదయ్య మిర్జంపేట్ మాజీ సర్పంచ్ సిరికొండ కొమురయ్య, వార్డు సభ్యులు గోపు సతీష్,ఉయ్యాల ఓదెలు గౌడ్,సిరికొండ సదానందం, పుల్లూరి కుమార్,మూల రాజు, మొగిలి తిరుపతి (నాని) తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మనపల్లి లో బీజేపీ ప్రచారం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని 73వ బూత్ నిమ్మనపల్లి గ్రామంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ యాదవ్ ఉపాధి హామీ కూలీల వద్ద పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలను వివరిస్తూ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్, మండల ఓబీసీ మోర్చా పదాల శ్రీధర్ ,సిబిజేవైఎం మండల అధ్యక్షులు మామిడి ఉమేష్ , బూత్ అధ్యక్షులు బాసాని లక్ష్మణ్ , బి ఎల్ ఎ టు అట్ల కుమార్, రాజయ్య శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పాలి...

**- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిరహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ..కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను మోసం చేసి ఆరు గ్యారంటీ ల పేరు చెప్పి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ కి పార్లమెంటు ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గారిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. అనంతరం కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు...ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, సలెంద్ర రాములు, ధర్మపురి, సొసైటీ డైరెక్టర్ మెట్టు సమ్మయ్య...యూత్ ప్రెసిడెంట్ కళావేన కుమార్ గ్రామ శాఖ అధ్యక్షులు కళవేన సతీష్,కళవేన నరేష్ చొప్పరి సదయ్య, సిరాలపు మహేష్,కళవేన మల్లయ్య,సుందర్, కళవేన రమేష్,అశోక్,కళావేన స్వప్న కళావేన మంజుల,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# గడ్డం వంశీకృష్ణ కి మాదిగల మద్దతు

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ఎంఆర్పీఎస్ సృష్టి కరణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ కు మాదిగలు మద్దతుగా నిలుస్తున్నట్లు ఎం ఆర్పీ ఎస్ నాయకులు స్పష్టం చేసారు. రాష్ట్ర అధ్యక్షుడు మేడిపల్లి బాపయ్య ఆదేశాల మేరకు రాష్ట్రంలో జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎస్సీల ఏబిసిడిలు వర్గీకరణ కొరకై సుప్రీంకోర్టులో ప్రత్యేక న్యాయవాదులను ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, ప్రభుత్వం విప్ అద్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీ, రాజ్యసభ, కార్పొరేషన్ పదవుల్లో ప్రాధాన్యత గురించి ఏప్రిల్ 13 న ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీకి, ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ కి మద్దతు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సమావేశం లో కొండ్ర శంకర్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ,కన్నూరి బాబు,కొయ్యాల మొండి,కాంపెల్లి బాబు,రేగుల స్వామి, పల్లె రాజయ్య, పల్లె లింగయ్య, కిరణ్, సాయికుమార్, మహంకాళి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో దుక్కులు దున్నడంతో అధిక లాభాలు

**- మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్**

**సూర్య ముత్తారం**



రబీ యాసంగి పంట తర్వాత దుక్కిని వదిలివేయకుండా నేలను వేసవిలో దుక్కులు చేయడం వల్ల వివిధ రకాల ఉపయోగాలు ఉన్నాయని ముత్తారం మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్ తెలిపారు. ముత్తారంలో యాసంగి దున్నిన దుక్కిని పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ యాసంగి పంట పూర్తి అయిన తర్వాత 30 సెంటీమీటర్ల లోతు వేసవి దుక్కులు చేసుకోవాలన్నారు. వేసవి దుక్కులు చేయడం వల్ల కలిగే లాభాల గురించి వివరించారు. కలుపు మొక్కలైన తుంగ గరికలు వేళ్ళతో సహా సూర్య రష్మికి ఎండి పోయి కలుపు సమస్య తగ్గుతుందన్నారు. అదేవిధంగా కలుపు మొక్క లు కుళ్లిపోయి నేలలో సేంద్రియ కర్బనం పెరిగి భూసారం పెరుగుతుంద న్నారు. వేసవి దుక్కుల వల్ల పురుగు కోశస్థ దశ భూమి లోపల నుండి బయ ట పడి సూర్య రశ్మి వేడికి చనిపోవడం వలన రాబోవు పంటకు చీడపీడల ఉధృతి తగ్గుతుందన్నారు. భూమి లోపల పొరలు పగిలి నేల గుల్ల వారి మొక్కలు వేరు వ్యవస్థ పెరుగుదలకు ఉపయోగపడతాయి అన్నారు.

# పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వహించాలి ......

**- పోలింగ్ నిబంధనలపై అధికారులు అవగాహన కలిగి ఉండాలి.. - పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత ఎన్నికల కమీషన్ జారీ చేసిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వహించాలని, అందుకు పూర్తిగా సన్నద్ధం కావాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా అన్నారు. గురువారం పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పెద్దపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సహాయ రిటర్నింగ్ అధికారి బి.గంగయ్య ఆధ్వర్యంలో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించారు.



మే 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమీషన్ నిబంధనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి, సమస్య ఉత్పన్నమైతే అనుసరించాల్సిన విధి, విధానాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ అధికారులు ఉదయం మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ ఏజెంట్లు రాని పక్షంలో 15 నిమిషాలు వేచి చూసి తర్వాత మాక్ పోలింగ్ నిర్వహించాలని, పోలింగ్ రోజు ప్రతి రెండు గంటలకు పోలింగ్ కేంద్రంలో నమోదవుతున్న పోలింగ్ శాతం వివరాలను అందజేయాలని, పోలింగ్ ముగిసే సమయంలో నిబంధనలను పాటిస్తూ అవసరమైన రిపోర్టులు అందజేయాలని, పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ లు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



## నిరుపేద దివ్యాంగురాలికి చేయూత

**సూర్య వెల్గటూర్**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని కిషన్ రావుపేట గ్రామానికి చెందిన నిరుపేద దివ్యాంగురాలు రాయించు వాసవి పేదరికం గురించి జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ అసోసియేషన్ మాజీ జిల్లా అధ్యక్షుడు మైలారపు లింబాద్రి కి తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా సమాచారం అందించగా ఆమె పేదరికానికి చలించి గురువారం మైలారపు లింబాద్రి - లక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాయించు వాసవికి రూ. 2000/- నగదు తోపాటు బియ్యం, నిత్యావసర సరుకులు సుమారుగా రూ. 6000 /- విలువగల సామాగ్రిని సముద్రాల రమేష్ గుప్తా చే అందజేశారు. ఈ సందర్భంగా సముద్రాల రమేష్ గుప్తా మాట్లాడుతూ నిరుపేద దివ్యాంగురాలికి ఆర్థిక సాయం అందజేసిన మైలారపు లింబాద్రి దంపతులకు కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే దాతలు ఎవరైనా ఈ దివ్యాంగురాలి ని ఆదుకోవాల్సిందిగా, ముఖ్యంగా ఆర్యవైశ్య సామాజిక వర్గ నాయకులు చలించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బొంగాని మారుతి, ఎండి మహమ్మద్, దుర్గం శ్రవణ్, నిమ్మ కృపాకర్ లతోపాటు వాసవి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రేరణ శిక్షణకు జిల్లా నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపిక..

**- గుజరాత్ లో ఈ నెల 13 నుంచి 17 వరకు శిక్షణ కార్యక్రమం.**

**- జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం..**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**





కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రేరణ కార్యక్రమానికి పెద్దపెల్లి జిల్లా నుండి ఒక బాలిక, ఒక బాలురు ఎంపికయ్యారు. మే 13 నుంచి మే 17 వరకు గుజరాత్ రాష్ట్రంలోని వాదనగర్ లో జరిగే జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి ఎస్కార్ట్ టీచర్ తో కలిసి పాల్గొంటారు. ఏప్రిల్ 10న పెద్దపల్లి జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి ప్రేరణ పోటీలలో బాలుర విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అప్పన్నపేట విద్యార్థి మొహమ్మద్ అలీ రిషన్, బాలికల విభాగంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల పాఠశాలకు చెందిన పరిశే ఆభిజ్ఞ ఎంపికయ్యారు. వీరితోపాటు తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెలకు చెందిన సుజాత బాటని లెక్చరర్ ఎస్కార్ట్ గా మే 9న గుజరాత్ కు బయలుదేరనున్నారు. వాదనగర్ మ్యూజియంలో దేశ చారిత్రాత్మక వారసత్వ సంపద అధ్యయనాలు, వివిధ అంశాలపై వారం రోజులపాటు శిక్షణ ఇస్తారు. వీరితోపాటు వివిధ రాష్ట్రాల నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు వారం రోజుల పాటు వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ఆచార వ్యవహారాలపై ఒకరి కొకరు వివరిస్తారు. ఇలాంటి జాతీయస్థాయి ప్రేరణ కార్యక్రమం జరగడం ఇదే మొదటిసారి. జిల్లా నుంచి జాతీయ స్థాయి ప్రేరణ కార్యక్రమానికి విద్యార్థులు ఎంపిక కావడం పట్ల జిల్లా విద్యాధికారి డి.మాధవి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ పి. ఎం.షేక్ హర్షం వ్యక్తం చేసి సంబంధిత విద్యార్థులకు తమ అభినందనలు తెలియజేశారు



## యాదవుల మధ్య రాజకీయ చిచ్చు పెట్టొద్దు....

**-మారం తిరుపతి...**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

యాదవుల మధ్య రాజకీయాలు చిచ్చు పెట్టొద్దని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు మారం తిరుపతి అన్నారు. పెద్దపల్లి ఓ ఫంక్షన్ హాల్ లో యాదవులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులందరూ ఐక్యతతో ఉండి వివిధ ఎన్నికల్లో కూడా కలిసి పని చేశామని అన్నారు కొంతమంది యాదవ మహాసభ సంఘం నాయకులు వారికి తోచిన విధంగా మాట్లాడుతున్నారని, మారం తిరుపతికి అఖిల భారత యాదవ మహాసభకు సంబంధం లేదని అన్నారు యాదవుల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశామని, ఇప్పుడు కొద్ది రోజుల్లోనే అంత మేమే అని చెప్పుకుంటున్నారన్నారు. గొర్రెల పథకం కోసం కొట్లాడితే బిఆర్ఎస్ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నారని గుర్తు చేశారు . కేంద్ర రాష్ట్రాల మధ్య డివియేషన్ ఉన్నందున అందుకే నగదు బదిలీ నిలుపుదల చేసినట్లు తెలిపారు. వ్యాపారాల కోసం సంఘాల పేరు వాడుకోకూడదని కేవలం యాదవుల అభివృద్ధి కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజ కొమురయ్య, ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఆవుల లత, సలేంద్ర రాములు యాదవ్, గొడుగు మల్లేష్ యాదవ్, ఓదెల మండలం గొర్ల కాపర అధ్యక్షుడు బండ నిఖిల్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రావుపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు మంద స్వామి యాదవ్,జూలపల్లి యాదవ సంఘం అధ్యక్షుడు కొమ్మ ఐలయ్య, మల్లెతుల నరసయ్య, మల్లెపూల మల్లేశం, పోల గాని సతీష్, పెద్ద కాల్వల గ్రామ శాఖ అధ్యక్షుడు బాపు యాదవ్ , పొలం మల్లయ్య , వేల్పుల కుమార్, సదయ్య శంకరయ్య, కాలువ కొమురయ్య ,సికత్తర్ల స్వామి ,వేంసాని కొమురయ్య యాదవ్, మారం ఐలయ్య యాదవ్,, మల్లెత్తుల రమేష్ యాదవ్ , మారం వెంకట రమణ యాదవ్, మల్లెతుల రమేష్ యాదవ్ , మారం వెంకటేశం యాదవ్ యాదవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**- ఎస్సై ఆంజనేయులు**

**సూర్య కోనరావుపేట**



ఎన్నికల నియమాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఆంజనేయులు హెచ్చరించారు. గురువారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల కోడ్ ను ఎవరు ఉల్లంఘించవద్దని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేలా ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.పోలింగ్ లో ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.అలాగే సైబర్ క్రైం వంటి పలు అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జగన్,తిరుపతి, రవి,తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**-అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వి.హనుమ నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంథని అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించబడిన పిఓ/ఏపిఓ లకు ఈవిఎం, వి వి ఫ్యాట్, బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ ల పై పోలింగ్ అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని రెవెన్యూ డివిజినల్ అధికారి హనుమ నాయక్ అన్నారు. సెంటనరి కాలనీ జె ఎన్ టి యు కళాశాలలో పిఓ /ఏపిఓ అధికారులకు గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కార్యక్రమంలో పాల్గొనీ మాట్లాడారు. ఈ నెల 13న జరిగే పోలింగ్ ను విజయవంతం చేసేందుకు పోలింగ్ అధికారులు ఎన్నికల కమిషన్ నియమ నిబందనలు, మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, బ్యాలట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వి వి ఫ్యాట్ ల కనెక్షన్లు వాటి పని తీరు రిపేరు వస్తే తీసుకోవలసిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించినారు. అలాగే మంథని నియోజకవర్గం లోని అన్నీ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది అని, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎంపీ ఎన్నికకు 42 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున మరియు నోట తో పాటు 43 మంది ఉన్నందున 3 బ్యాలెట్ యూనిట్స్ ఉపయోగించటం లో తర్ఫీదు పొందగ లరని సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రైనింగ్ నోడల్ అధికారి కమాన్ పూర్ తహశీల్దార్, ఎండి.అరీఫోద్దీన్, రామగిరి తహశీల్దార్ రాంచందర్ రావు, నాయబ్ తహశీల్దార్ కమాన్ పూర్ సుదాటి కోటేశ్వర్ రావు, మాస్టర్ ట్రైనర్స్ గోపు రవీందర్ రెడ్డి, హరి ప్రసాద్, భరత్ రెడ్డి, రాజేశ్వర్ రావు తదితరుల తో పాటు పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు



## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అన్నారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందంచె జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలని, భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఓటు ప్రజాస్వామ్య పద్ధతిలో ఉపయోగించే ప్రజల చేతిలో ఆయుధమని, సమర్థవంతమైన పాలకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరి పైన ఉందని పాట మాట రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు జనగామ రాజనర్సు,కోంద్ర వెంకన్న గౌడ్, బుర్ర శంకర్ గౌడ్,సలెంద్ర రాజన్న, దీకొండ శ్రావణ్, జిన్న రమ, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో టాపర్ గా నిలిచిన క్రీసెంట్.

**- విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రాష్ట్ర విద్యా సంస్థ మంగళవారం విడుదల చేసిన పదవ తరగతి ఫలితాలలో 4 స్టేట్ ఫస్ట్ 10/10 GPA ల తో క్రీసెంట్ విద్యాసంస్థ అఖండ విజయం సాధించింది. బి శ్రేష్ఠ 10 జి పి ఏ, ఎండి ఆఫ్వాన్ జైద్ 10 జిపిఏ, ఎం శ్రావ్య 10 జిపిఏ, వి సుచేత పటేల్ 10 జిపిఏ లతో పాటు కే స్పందన 9.8 జిపిఏ,బి హర్షిని9.8 జి పి ఏ, కే అక్షయ 9.8 జి పి ఏ, ఏం వైష్ణవి 9.8 జిపిఏ,సన మహ్విన్ 9.8 జి పి ఏ లు,ఏం హర్షిని ప్రియ 9.7,పూజిత 9.7, మరో ఐదుగురు 9.5, తొమ్మిది మంది 9.3, నలుగురు 9.2, ముగ్గురు 9.0 జి పి ఏ లు సాధించారు. 100% ఉత్తర్ణతో పాటు, మొత్తం 76 మందిలో 32 మంది 9 జి పి ఏ ఆపైన సాధించారు. మంచి ఫలితాలు సాధించి క్రీసెంట్ విద్యాసంస్థను ఉన్నత స్థాయిలో నిలిపిన విద్యార్థిని, విద్యార్థలను క్రిసెంట్ పాఠశాలల అధినేత ఎస్ డబ్ల్యూ అయాజ్, సీఈవో తాహా బిలాల్, ప్రిన్సిపాల్ సయ్యద్ నసీర్ లు అభినందించారు. ఈ ఘన విజయానికి కారణమైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులకు ధన్యవాదములు తెలిపారు.



# జిల్లాను ఉంచుతారా..? తీసేస్తారా..?ముఖ్యమంత్రితో ప్రకటన చేయించండి

**- రెడ్డబోయిన గోపి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగ ప్రదాత ప్రతిమనే పెట్టుకున్నాం.రాజ్యాంగాన్ని మార్చే అవసరం మాకు ఎందుకు ఉంటుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రెడ్డివైన గోపి ఖండించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్బు లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ బిజెపి అధికార ంలోకి వస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తప్పుడు ప్రచారం చేస్తున్నాడని దీనిని ప్రజలు ఎవ్వరు నమ్మవద్దన్నారు. మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని ఓబిసి రిజర్వేషన్ కల్పించేందుకు బిజెపి కృషి



చేస్తుందని అన్నారు.ఓ బీసీలకు కూడా రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకొ చ్చిందన్నారు. పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకున్నాం, రాజ్యాంగాన్ని మార్చే అవసరం మాకు ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు.400 సీట్లు బిజెపి గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని చేసిన వ్యాఖ్యలు ఇది ఏమాత్రం నిజం కాదని గుర్తు చేశారు.గతంలో కూడా తమకు మెజార్టీ సీట్లు ఉన్నప్పటికీ తామేమి రిజర్వేషన్లు మార్చలేదని గుర్తు చేశారు.సిరిసిల్ల జిల్లాను తొలగించే కుట్ర చేస్తున్నారని ఒకవేళ అది అబద్ధం అయితే రేపు సిరిసిల్లలో పర్యటిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి నోటి వెంట జిల్లా ఉంటుందా ఊడుతుందో చెప్పాలని గోపి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ధూమాల శ్రీకాంత్,వడ్నాల శేఖర్,పల్లికొండ నరసయ్య, దేవులపల్లి శ్రీనివాస్,పిల్లి రాజు,చోక్కి శ్రీనివాస్, వెలిచాల అభి,లింగంపల్లి రాము,వేముల ప్రవీణ్, బూర సందీప్,చక్కని మహేష్,వేముల నితిన్, గాజుల అనిల్,సామల సాయి,బిట్ల జాఫర్,బూట్ల సాగర్,నాగం కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సిరిసిల్ల పట్టణంలో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సభలో పాల్గొంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం నాలుగు గంటలకు బహిరంగ సభ ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడంతో ప్రజలు కూర్చునేందుకు పెద్దపెద్ద టెంట్లతో గుడారాలు నిర్మిస్తున్నారు.ఎండ వేడిమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా తాగునీరు ఇతర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నారు.సభా స్థలంలో ఏర్పాట్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డిలు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## కరీంనగర్ ఎంపీగా వినోద్ కుమార్ ను గెలిపించండి

**- గడపగడపకు ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ మాధవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే ఎంపీగా బిఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని ఆయన సతీమణి డాక్టర్ మాధవి కోరారు. గురువారం సాయంత్రం ఆమె సిరిసిల్ల పట్టణంలో విస్తృతంగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్న ఆమె నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే వినోద్ కుమార్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పట్టణంలోని బి వై నగర్ గోల్డెన్ టెంపుల్ లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గడపగడపకు తిరుగుతూ పార్లమెంటు ఎన్నికల్లో వినోద్ కుమార్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. బి వై నగర్ లోని 31,32,33,34,35 వార్డులలో ప్రచారాన్ని నిర్వహించారు. డాక్టర్ మాధవి తో పాటు సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమా, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.



## రాజన్న సేవలో తొగుట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవ నంద స్వామి

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారిని తొగు ట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధ వానంద స్వామి వారు దర్శించు కునేందుకు ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభం తో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని అభిషేకం చేసుకున్నారు. స్వామి వారి కళ్యాణమండపంలో ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు ఆశీర్వచనం గావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ కృష్ణ ప్రసాద్, ఏఈఓ శ్రీనివాస్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు,ఆలయ పర్యవేక్ష కులు తిరుపతి రావు, ఇన్స్పెక్టర్ చెక్కిళ్ళ అశోక్, ఈ.ఓ. సీసీ ఎడ్ల శివ సాయి, ఆలయ అర్చకులు, వేదపండితులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టను రీతిగా మాట్లాడితే సహించేది లేదు..

**- జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత**

**సూర్య సిరిసిల్ల టౌన్**

కోట్ల రూపాయలు బ్యాంకుకు ఎగనామం పెట్టిన రాణి రుద్రమరెడ్డికి పొన్నం ప్రభాకర్ ను విమర్శించే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప అన్నారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత విలేఖల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కాముని వనిత,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వెలుముల స్వరూప మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేసిన రాణి రుద్రమదేవి పైన తీవ్రంగా ధ్వజమెత్తారు.ఐదు కోట్ల రూపాయలు గంగుల కమలాకర్ దగ్గర తీసుకొని హుస్నాబాద్ లో పోటీ చేశారని నోటికి వచ్చినట్టుగా మాట్లాడడం సరికాదని హెచ్చరించారు.ఆధారాలు లేకుండా ఎది పడితే అది మాట్లాడం సరికాదని అన్నారు.16 కోట్ల రూపాయలు బ్యాంకుకు ఎగనామం పెట్టిన ఘనత రాణి రుద్రమదేవికి ఉందని తెలిపారు. జర్నలిస్టుల దగ్గర డబ్బులు వసూలు చేసిన ఘనత నీకే ఉందని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పార్టీ స్కామ్ ల పార్టీ కాదు స్కీముల పార్టీ గుర్తు పెట్టుకోనని అన్నారు.ఎక్కడినుండో వచ్చి సిరిసిల్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేశావు మీరెన్ని కోట్ల రూపాయలు తీసుకొని పోటీ చేశారని అన్నారు.తెలంగాణ పార్టీ పెట్టి ఆస్తులు రాయించుకున్న ఘనత మీదేనని అన్నారు.పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా గెలిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడైనా ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అర్హత ఉన్నటువంటి వ్యక్తి అన్నారు. ఖబర్దార్ రాణి రుద్రమదేవి ఇంకోసారి నోటికి వచ్చినట్టు మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో ప్రధాన కార్యదర్శి అరుణ, ఉపాధ్యక్షురాలు రోజా,వార్డు అధ్యక్షురాలు జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

**- టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



రాజన్న సిరిసిల్ల జిల్లాను రద్దు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్రలు చేస్తోందని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొల్లి రామ్మోహన్ ఆరోపించారు. గత ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన 33 జిల్లాలను రద్దుచేసి 17 జిల్లాలుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేసినట్లు పత్రికల్లో వార్తలు వస్తున్నాయని ఆయన వెల్లడించారు. పోరాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లా రద్దు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో జిల్లా ప్రజలు సహించబోరని, కాంగ్రెస్ పార్టీకి గట్టి గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. శుక్రవారం సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా రద్దు పై వస్తున్న వార్తల పట్ల స్పష్టత నివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలను రద్దు చేస్తే ప్రస్తుతం ప్రజలకు అందుతున్న సేవలు నిలిచిపోతాయని అభివృద్ధి ఆగిపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాల ఏర్పాటుతో ఇక్కడికి వచ్చిన అధికారులు, కలెక్టరేట్, జిల్లా పోలీసు కార్యాలయం తరలిపోతాయని, తద్వారా ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన అన్నారు.కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలను రద్దు చేస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెబుతారని ఆయన అన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో గడపగపకు ఎన్నికల ప్రచారం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధి లోని 11వ వార్డులో గురువారం గడపగడపకూ పార్లమెంటు ఎన్ని కల ప్రచారాన్ని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ బ్లాక్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సాగరం వెంకట స్వామి,మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, నాయకులు కనికరపురాకేష్, కూర దేవయ్య, కూరగాయల శ్రీశైలం,తోట రాజు,అరుణ్ తేజ చారి,తోట లహరి,నాగుల రాము, కొక్కుల బాలకృష్ణ, సాబీర్,అన్నారం శ్రీనివాస్, మండే రాజు,వలి, ముప్పిడి శ్రీధర్,నాగుల విష్ణు,అక్కనపెల్లి నరేష్, కైరి పరశు రాం,అంబటి చందు,దుర్గం పరశురాం,బాబు, తదితరులు పాల్గొన్నారు.



## వరి కోయ్యలకు నిప్పు

**- దగ్ధమైన కరెంటు మోటార్లు.. స్టార్టర్లు రైతులకు తీవ్ర నష్టం**

**సూర్య కోనరావుపేట**

వరి కొయ్యలకు నిప్పు పెట్టడంతో మంటలు చెలరేగి పొలాల్లోని పశుగ్రాసం తో పాటు, కరెంటు మోటార్లు,స్టార్టర్లు,పైపులు, వైర్లు కాలిపోయాయి. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఊర చెరువు కట్ట కింద గుర్తు తెలియని వ్యక్తి కొయ్య కాళ్లకు నిప్పంటించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి మంటలు వ్యాపించడంతో 20 మంది రైతులకు తీవ్ర నష్టం జరిగింది. కొంతమంది రైతులు తమ పశువులను పొలాల్లో కట్టేయాగ మంటల్లో చిక్కుకున్నాయి.కట్లు విడిపించడంతో పశువులకు ప్రాణాపాయం తప్పింది.రైతుల కరెంటు సామాగ్రి అన్ని కాలి బూడిదయ్యాయి. సుమారు 2 లక్షల వరకు రైతులకు నష్టం జరిగినట్లు బాధిత రైతులు మల్లెవెని బాలకిషన్,తిరుపతి, అమరేందర్,ముత్తయ్య,రాజు,ఐలయ్యలు వాపోయారు. అగ్రికల్చర్ ఆఫీసర్లు వరి కొయ్యలను కాల్చకుండా రైతులకు అవగాహన కల్పించాలని ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని భాధిత రైతులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు

**- కేసీఆర్ బస్సు యాత్రకు నిషేధం విధించడం అప్రజాస్వామికంగా -'ఖని' వేదికగా ఎవరి చరిత్ర ఏంటో తేల్చుకుందాం రా**

**- వివేక్ కు సవాలు విసిరిన బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి 'కొప్పుల'**

**సూర్య-గోదావరిఖని:**



సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు, 20 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా, మంత్రిగా ప్రజల మన్ననలను పొందడమే కాకుండా, సింగరేణి బొగ్గు గని కార్మికుల హక్కుల సాధన, సదుపాయాల కల్పనకు విరోచిత పోరాటాలు చేసిన తనపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తప్పుడు ప్రచారాలు చేయడం పట్ల పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గురువారం ఇక్కడి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు తనపై మాట్లాడడం చూస్తుంటే తనకు నవ్వు వస్తోందని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేలు వారి స్థాయిని మరిచి మాట్లాడడం వారి విజ్ఞతకు వదిలేస్తు న్నానని అన్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ కేవలం దివంగత నేత కాక వెంకటస్వామి ద్వారా మాత్రమే రాజకీయాల్లోకి రావడం జరిగిందని, వివేక్ ఏనాడూ కూడా ప్రజల పక్షాన ఉద్య మాలు చేసిన సందర్భాలు లేవని, ప్రజలను ఆదుకోవడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లాంటి విషయాలు వివేక్ కు తెలియవని, అతని పొలిటికల్ వర్కింగ్ స్టైల్ కాస్త తేడాగా ఉంటుందని వివరించారు. 15 నిమిషాల సమయం కూడా స్థానిక ప్రజల కష్టాలు, నష్టాలు తెలుసుకోలేని పరిస్థితిలో వివేక్ ఉంటాడని, అతన్ని కలవాలంటే హైదరాబాద్ కు వెళ్లాలని, పోనీ అంత దూరం ప్రయాసపడి వెళ్లినా మాట్లాడుతాడా అంటే అది కూడా ఉండదని, ఛలో.. ఛలో... అంటూ వెళ్లిపోవడం జరుగు తుందని చెప్పుకొచ్చారు. కార్మికులను విస్మరించిన నాయకుడు అంటూ తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఒక్కసారి 30 ఏళ్లు వెనక్కి వెళితే తన పోరాట చరిత్ర ఏంటో తెలుస్తుందని, సినిమా డైలాగ్స్ లాగా మాట్లాడి వెళ్లిపోయే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు కార్మికుల సమస్యలు ఏంటో వారికి తెలియవని అన్నారు. సింగరేణి సంస్థకు చెందిన జిడికె-7 ఎల్ఈపి గని ప్రమాదంలో 17 మంది కార్మికులు నీట మునిగి చనిపోతే, తాను చేపట్టిన ఉద్యమానికి అప్పటి ప్రభుత్వం, పోలీసులు తనను 11 రోజులు జైల్లో పెట్టారని, దాదాపు 30 ఏళ్ల క్రితం ఫిల్లర్స్ కార్మికుల కోసం జరిగిన సమ్మె లో తాను కార్మికులకు మద్దతునిచ్చి సమ్మెను ఉధృతం చేస్తున్నాననే నెపంతో మూడు నెలల ఐదు రోజులు జైల్లో పెట్టారని, ఆరు రోజుల ఆమరణ దీక్ష, 45 రోజుల చారిత్రాత్మక సమ్మె నేపథ్యంలో తనపై నాసా చట్టం క్రింద కేసు నమోదు చేయడం లాంటి ఎన్నో నిర్బంధాలను, జైలు జీవితాన్ని అనుభవించిన చరిత్ర తనదని కొప్పుల ఈశ్వర్ గుర్తు చేశారు. తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలో కూడా కార్మికుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఎన్నో హక్కులు, సదుపాయాలు సాధించడం జరిగిందని వివరించారు. 1989లో దివంగత నేత కాకా వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంట్ నుండి ఎంపీగా గెలవడం జరిగిందని, ఆ తర్వాత 2009లో వివేక్ కూడ ఎంపీగా గెలిచి ఈ ప్రాంతానికి చేసిన సేవ ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించలేని కుటుంబం ఏదైనా ఉందా అంటే అది కేవలం కాకా వెంకటస్వామి కుటుంబం మాత్రమేనని, అంతర్గాం స్పిన్నింగ్, వీవింగ్ మిల్ మూతపడు తున్న సమయంలో కాకా కేంద్ర మంత్రిగా ఉన్నారని, ఆ సమయంలో కూడా తాను తెలుగు దేశం పార్టీలో ఒక నాయకుడిగా ఉన్నప్పటికీ కార్మికులు, వారి కుటుంబాలు ఆకలితో బాధపడకుండా ఉండేందుకు ఒక లారీలో బియ్యం పంపిన చరిత్ర తనదని గుర్తు చేశారు. కరోనా సమయంలో కంటికి కనిపిం చకుండా పోయిన వివేక్ తనపై ఆరోపణలు చేయడం ఇప్పటికైనా మానుకోవాలని, అలాకాకుండా ఎవరి రాజకీయ చరిత్ర, ప్రజా జీవితం ఏంటో మాట్లాడుకునేందుకు చౌరస్తా వేది కగా బహిరంగంగా మాట్లాడుకునేందుకు వివేక్ సిద్ధమా అని సవాలు విసిరారు. అసలు సామా జిక న్యాయం అంటే ఏంటో వివేక్ కు తెలుసా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లను పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో ఒకే కుటుంబం నుంచి ముగ్గురు అనుభవించాలని చూడడం గర్హనీయమని, అసలు కాకా కుటుంబం ఇంకా రిజర్వేషన్లను అనుభవించడం పై ఇప్పటికే దళిత వర్గాల్లో చర్చ మొదలైందని, రాబోయే కాలంలో ప్రజలే వారికి గుణపాఠం చెబుతారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బస్సు యాత్రకు వస్తున్న ప్రజాధారణ చూసి రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్, కేంద్రంలో ఉన్న బీజేపీ పార్టీలకు దడ పుట్టిందని, కేసీఆర్ ప్రజల వద్దకు వెల్లకుండా బస్సు యాత్రకు అప్రజాస్వామికంగా 48 గంటలు నిషేధం విధించారని ఈశ్వర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ శుక్రవారం రాత్రి 8 గంటలకు గోదావరిఖని పట్టణం నుండి మళ్లీ కేసీఆర్ బస్సు యాత్ర మొదలవుతుందని, రామగుండం నియోజకవర్గ ప్రజలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని బస్సు యాత్రను విజయవంతం చేయాలని కొప్పుల ఈశ్వర్ కోరారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిటి. స్వామి, కౌశిక హరి, పెంట రాజేష్, గోపు ఐలయ్య యాదవ్, ఆర్.జిమ్మీ బాబు, సంధ్యారెడ్డి పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో అలరించిన వీడ్కోలు సంబరాలు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, ఈ.ఈ.ఈ. ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థుల వీడ్కోలు వేడుకలు గురువారం ఆటపాటలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ఈ రెండు విభాగాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అకాడమిక్స్ లో చురుకుదనంతో పాటు సాంకేతిక నైపుణ్యాలు, వ్యక్తిగత విలక్షణాలను పెంపొందించుకుంటూ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేలా విద్యార్థులు అందరూ సాధన చేయాలని సూచించారు. అటు తర్వాత ప్రిన్సిపల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోర్స్ పూర్తయిన విద్యార్థులు తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని, ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సంపాదించిన వాళ్ళు తమతమ కంపెనీలలో తమ నైపుణ్యాలు కనబరుస్తూ ఉన్నత స్థాయికి వెళ్లాలని, ఉద్యోగాల కోసం ప్రయత్నించే వారికి మేనేజ్మెంట్ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ రామచంద్, ఈ.ఈ.ఈ. ఇంజనీరింగ్ విభాగాధిపతి ఓదెలు యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు అధిక సంఖ్యలో ఉద్యోగాలు సాధించినందుకు ప్రశంసించారు. అంతేకాకుండా అతి త్వరలో జరగబోయే పరీక్షలకు సమాయత్తము కావాలని సివిల్, ఈ.ఈ.ఈ. విద్యార్థులకు వారు సూచించారు. అనంతరం ఉద్యోగం సాధించిన విద్యార్థిని విద్యార్థులు వారియొక్క అభిప్రాయాలు తెలియజేశారు. అంతేకాకుండా కళాశాల యాజమాన్యానికి, ప్రిన్సిపాల్, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆటపాటలతో సందడి చేశారు. ఇట్టి వీడ్కోలు కార్యక్రమంలో కళాశాల పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇన్చార్జి రమేష్, వివిధ డిపార్ట్మెంట్ల విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# అదనంగా బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి 28 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా అవసరమవుతున్న బ్యాలెట్ యూనిట్స్ ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు బీయూల సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనికి పలువురు రాజకీయ పార్టీల నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తున్న నేపథ్యంలో అదనంగా బ్యాలెట్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గత ఎన్నికల్లో హుజురాబాద్ లో వాడిన 610 బ్యాలెట్ యూనిట్స్ ను తెప్పించామని చెప్పారు. కరీంనగర్లో 389 బ్యాలెట్ యూనిట్స్ అందుబాటులో ఉన్నాయని, మరో 700 యూనిట్లు హైదరాబాద్ నుంచి వచ్చాయని పేర్కొన్నారు. ఈ మేరకు వీటన్నింటిని కలుపుకొని ఫస్ట్ టైం సప్లమెంటరీ రాండమైజేషన్ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నాలుగు నియోజకవర్గాలకు బ్యాలెట్ యూనిట్స్ ను పకడ్బందీగా అలాట్మెంట్ చేశామని వివరించారు. కరీంనగర్ నియోజకవర్గానికి 497, చొప్పదండికి 412, మానకొండూర్ కు 399, హుజురాబాద్ నియోజకవర్గానికి 385 బ్యాలెట్ యూనిట్స్ కేటాయించామని పేర్కొన్నారు. పక్కగా ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ కే మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, ఎంఐఎం, టిడిపి, సిపిఎం నాయకులు బర్కత్ అలీ, కళ్యాడపు ఆగయ్య, మిల్కురీ వాసుదేవ రెడ్డి, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**సూర్య మంథని**

మంథని మండలనికి చెందిన కాకతీయ స్కూల్ విద్యార్థులు మొన్న వెలువడిన పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఘనంగా కాకతీయ పాఠశాల విద్యార్థులు10/10 సాధించిన జె . సూర్య మణిదీప్, ఎం. అశ్విత, వి. హారిక, వి. శ్రీవిన్యకు ఈరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు శాలువాతో సన్మానం చేసి అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివి ఇంకా ఎన్నో ఉన్నతమైన శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. వారి వెంట పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారు, మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు ముసుకుల సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



